ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతిరోడ్డు ముత్యాలరెడ్డి నగర్ 5వ లైన్‌లో ఉన్న 'క్రైస్ట్ ఆర్ఫన్ సెంటర్ మినిస్ట్రీస్ (సీఓసీఎం)డైరెక్టర్ మెరుగుమోలు స్టీఫెన్ సుందర్ ఆధ్వర్యంలో సాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ పి.మునిరాజు ముఖ్య అతిథిగా పాల్గొని గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లీగల్ అడ్వైజర్ ఎం.సుధాకర్ బాబు, సంస్థ కోశాధికారి కురగంటి సువర్ణ కుమారి, కార్యదర్శి బొడ్డు బ్లాండినమ్మ, మెంబర్ రామావత్ హనుమ నాయక్, మెరుగుమోలు సాలొమోను రాజు, మదర్ థెరిస్సా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఊచ శివరావు, బండెల నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడికొండూరు: మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మేడికొండూరు పోలీస్ స్టేషన్‌లో తుళ్లూరు డిఎస్పి పోతురాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో మేడికొండూరు సర్కిల్ పరిధిలోని ఫిరంగిపురం స్టేషన్ ఎస్సై కిషోర్‌తో పాటు తమ సిబ్బంది పాల్గొన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస శర్మ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు, తమ సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మంగళగిరి: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, మంగళగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పాకుల కృష్ణారావు చౌదరి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏళ్ల రత్న గోపాల్, సీనియర్ నాయకులు ఏళ్ళ గోపయ్య, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధిక, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: చరిత్రలో బ్రిటీష్ పాలకుల నిరంకుశ శృంఖలాల నుంచి భరత మాతకు విముక్తి కలిగిన శుభ దినం దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను అందరు ఉత్సాహంగా జరుపుకోవాలని మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు షేక్ షహెలా నర్గీస్ అన్నారు. 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఫిరంగిపురంలో జెండా పండుగను మంగళవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డి.పద్మనాభుడు, పోలీసు స్టేషన్ కార్యాలయంలో యస్.ఐ.చల్లా కిషోర్, ఫిరంగిపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మేడా బాబు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోను, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలాయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడితో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపిడివో దాసరి అనురాధ, వైకాపా నాయకులు జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ, వైస్ ఎంపిపి గుమ్మడి చంద్రం, మండలంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు సీపీఐ కార్యాలయం వద్ద దేశ స్వతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కార్యాలయం వద్ద త్రివర్ణ జెండాను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వీరాంజనేయులు, రైతు సంఘం నియోజకవర్గం, మండల సీపీఐ నాయకులు ఎం.అంకమ్మరావు, ఎం.చలం, షేక్ మీరా సాహెబ్, రామకృష్ణ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంటూరు వైద్యం : స్థానిక బ్రిపాలెం రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా వందనం చేశారు. ప్రిన్సిపల్ లక్ష్మీపతి, అకడమిక్ కో-ఆర్డినేటర్ గోపీచంద్‌ల ఆధ్వర్యంలో 50వేల పొడవు గల త్రివర్ణ పతాకాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ ప్రదర్శన చేశారు. అనంతరం శ్రీచైతన్య వ్యవస్థాపకులు డాక్టర్ బీఎస్ రావు జయంతి సందర్భంగా పాఠశాల ఏజీఎం నూతలపాటి అంజయ్య, ఆర్ఐ అప్పాజీలు బీఎస్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలతో కార్యక్రమాలు నిర్వహించారు.

మంగళగిరి : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళగిరి వీవర్స్ కాలనీ ది మంగళగిరి వీవర్స్-ఆపరేటివ్ చేనేత సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రగడ కోటయ్య, దామర్ల రమాకంతరావుకి, భారత పౌరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దామర్ల మోహన్, మునగాల విఠల్‌రావు, దామర్ల రాధాకృష్ణ, గుంటి వెంకటనారాయణ, చిన్నవరదేశ్వరారావు, గోలి పద్మనాదేశ్వరావు, జంజనం నాగేంద్రం, నందం బాబురావు, గంజి ఆనంద్, చింతక్రింది సాయికుమార్ లలిత్, వొలనుకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎంలో: విశ్వవిద్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య మనోజ్ కుమార్ అరోరా జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తితో కూడిన విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. యూనివర్సిటీ భద్రతా విభాగం అధిపతి రవికుమార్ ఆధ్వర్యంలో ఉపకులపతి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రేమకుమార్, డైరెక్టర్లు అనూప్ సింగ్, పంకజ్ బల్వేరియా, డీన్ డాక్టర్ భరద్వాజ్, రంజిత్ థాపా తదితరులు పాల్గొన్నారు.

100 అడుగుల ఎత్తులో జాతీయ పతాకం:

77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళగిరి జాతీయ రహదారి నేతన్న సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన సుమారు వంద అడుగుల ఎత్తున్న జాతీయ పతాకాన్ని మంగళవారం ఉదయం శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంత రావు, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణ రెడ్డి ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ శిలాఫలకాన్ని కలెక్టర్ ఆవిష్కరించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంటీఎంసీ కమిషనర్ శారదా దేవి, మంగళగిరి తహశీల్దార్ రాంప్రసాద్, స్వాతంత్ర సమరయోధులు పాల్గొన్నారు.

తాడికొండలో: త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్రం అని ట్రిబుల్ ఎక్స్ అధినేత మాణిక్యవేలు అన్నారు. మోతడకలోని ట్రిబుల్ ఎక్స్ కంపెనీలో మంగళవారం స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రిబుల్ ఎక్స్ అధినేత మాణిక్యవేల్ జెండా ఆవిష్కరణ చేశారు. స్వాతంత్ర దినోత్సవం దాని ప్రాధాన్యత గురించి వివరించారు. స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో ట్రిబుల్ ఎక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

తుళ్లూరు విట్‌లో: విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిదిగా ఈవీపీ అండ్ గ్లోబల్ హెడ్ డాటా, ఎనలిటిక్స్, ఏఐ, ఎల్టిఐ మైండ్ ట్రీ జితేంద్ర చక్రవర్తి పుచ్చ హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా 2 ఎన్‌డీఆర్ఎఫ్, 2 మున్సిపల్ కార్మికులు, 2 వైద్య సిబ్బందికి మొత్తం 6 మందిని సత్కరించి జ్ఞాపికలను అందించారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్‌వీ కోటా రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌కే ఖాదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్రోద్యమంలో గుంటూరు జిల్లాది ప్రత్యేక స్థానం: మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లాను ప్రగతిపథంలో ముందుకు నడిపించేందుకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు సమర్ధవంతంగా అమలుచేసేందుకు జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తున్నా రని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గుంటూరు పోలీస్ కవాతు మైదానంలో మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సం వేడుకలలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సాయుధ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి సందేశమిస్తూ పెదనందిపాడులో జరిగిన సహాయ నిరాకరణోద్యమం, సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలి పట్టణాలలో జరిగిన ఆందోళనలు, క్విట్ ఇండియా ఉద్యమకాలంలో ఏడుగురు తెనాలి ప్రజలు ప్రాణత్యాగాలు చేయడం ద్వారా స్వాతంత్రోద్య మంలో గుంటూరు జిల్లా ఒక ప్రముఖ పాత్రను పోషించి ప్రత్యేక స్థానాన్ని కలిగిఉందన్నారు. ఈ వజ్రోత్సవ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారందరిని స్మరించుకోవటం కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన: జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన కొనసాగింది. వ్యవసాయ, ఏపీఎంపీ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, గృహనిర్మాణ శాఖ, పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య శాఖ, రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖలు శకటాల ప్రదర్శన జిల్లా ప్రగతిని అద్దం పట్టేలా కొనసాగాయి.

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ దేశభక్తి స్ఫూర్తిని కొనియాడుతూ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. పాతగుంటూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, యాదవ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, ఎల్బీనగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, హిందూ కళాశాల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసఫ్స్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలకు అనుగుణంగా చేసిన ప్రదర్శనలు ఆద్యాంతం కనులపండుగలా కొనసాగాయి. ఎండీ హబీబుల్లా బృందం యోగాసనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా దేశ సేవలో అమరులైన సైనికుల వీరమాతలు విజయ లక్ష్మీ, సుబ్బమ్మ, కొల్లి జానకిలను ఘనంగా సన్మానించారు. శకటాల, సాంస్కృతిక ప్రదర్శనలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేశారు. ఇస్రో నిర్వహించిన యంగ్ ఇండియన్ సైంటిస్ట్ పోటీలలో సెలక్ట్ అయిన జిల్లాకు చెందిన ఐదుగురు విద్యార్థులకు మెమొంటోలు అందించారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన పోలీసులకు మహోన్నత సేవా పతకాలు, అధికారులు, ఉద్యోగులకు ప్రసంశ పత్రాలు ప్రధానం చేశారు.

ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను పరిశీలించిన అధికారులు: జిల్లాలోని ప్రభుత్వ శాఖలలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులు పరిశీలించారు. స్టాల్స్ ప్రదర్శనలో మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా పది మంది లబ్దిదారులకు రూ.5.74 లక్షల విలువ గలిగిన స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాల మంజూరు పత్రాలను, డీఆర్డీఏ ద్వారా స్త్రీనిధి పథకం ద్వారా 8617 మహిళా సంఘాల గ్రూప్‌లకు మంజూరైన రూ.46,08,00,000 చెక్కును, విభిన్న ప్రతిభావంతుల, ట్రాన్స్ జెండర్స్ మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ ద్వారా విభిన్నప్రతిభావంతులకు రూ.3.16 లక్షల విలువ కలిగిన ఉపకరణాలు మూడు చక్రాల మోటర్ వాహనాలు రెండు, లాప్‌టాప్ రెండు, టచ్ ఫోన్‌లు రెండు, శ్రవణ యంత్రాలు రెండు, వీల్ చైర్స్ రెండు ఉచితంగా, మత్స్య శాఖ ద్వారా ఫిష్ ఆంధ్ర పథకంలో మంజూరైన ఆటోలు, వ్యాన్‌లను లబ్దిదారులకు అందించారు. వేడుకలలో జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పీపీ వావా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హెనీ కత్తెర క్రిస్టీనా, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, కేఎస్ లక్ష్మణ రావు, శాసనసభ్యులు మద్దాళి గిరిధర రావు, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ చైర్మన్ భాగ్యలక్ష్మీ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అనురాధ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కాశయ్యకు ఏఐటీయూసీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-మంగళగిరి : నగరంలోని ఏయిమ్స్ హాస్పటల్లో చికిత్స తీసుకుంటున్న మంగళగిరి ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు కంచర్ల కాశయ్యను పరామర్శించిన ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఆకిటి అరుణ్ కుమార్, కార్యదర్శి మేడా హనుమంతరావు, సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, బుర్ల శ్రీనివాసరావు పరామర్శించి అనంతరం డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

ఘనంగా విజయమాధవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : మిర్చియార్డు డైరెక్టర్ కొప్పుల విజయమాధవి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తొలుత సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ గనిక ఝాన్సీ రాణి, గుంటూరు వైసీపీ నగర మహిళా వింగ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడిలో విజయ మాధవి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు జరిపారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరి, మేయర్ కావటి మనోహర్ నాయుడు, కేంద్ర బ్యాంక్ చైర్మన్ లాల్‌పురం రాము, డిప్యూటీ మేయర్ సజీలా, 32వ వార్డు కార్పొరేటర్ ఈచంపాటి వెంకట కృష్ణ ఆచారి, వార్డు ప్రెసిడెంట్ రత్న ప్రసాద్, బ్యాంక్ డైరెక్టర్ బంధా రవీంద్ర ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగింది. వైసీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మిర్చియార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ సమక్షంలో మిర్చియార్డులో కేక్ కటింగ్ జరిగింది. కార్పొరేటర్ కాంద్రుకుంట గురవయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేయగా పట్టు శాలువాతో సన్మానించి, పట్టుచీర బహుకరించారు. ఈ సందర్భంగా బ్రాడీపేటలోని అంధుల ఆశ్రమంలో బాలబాలికలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నృత్య అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ మేరిగ విజయలక్ష్మి, నాస్వి రాష్ట్ర మహిళా సభ్యురాలు మల్లెల సత్యవతి, కేతావత్ రవీంధర్ నాయక్, కొండారెడ్డి నాగేశ్వరరావు, అజేందర్ నాయక్, తిరుమలేశ్వరరావు, కోటిరెడ్డి విజయ్, దుర్గ, రత్నకుమారి, శిరీష, ఈదా విజయలక్ష్మి, మట్టా ఉమామహేశ్వర రావు, ప్రసన్న, మాతంగి గద్దర్, చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి యువత కృషి చేయాలి

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పురపాలక సంఘం కార్యాలయంలో మువ్వన్నెల జెండాల పూలమాలలతో అలంకరణ చేశారు. తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మున్సిపల్ కార్యలయంపై జాతీయజెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ దేశాభివృద్ధికి యువత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీం మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తుందని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా భవిష్యత్తులో తెనాలి పురపాలక సంఘాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. కమీషనర్ జశ్వంత్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేదప్రజలకు అందే విధంగా ఉద్యోగులు చేస్తున్నారు. వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరి ప్రసాద్, అత్తోట నాగమణి, పట్టణ ప్రముఖులు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ చిత్రపటానికి నివాళి

గుంటూరు కార్పొరేషన్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యా లయంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ చిత్రా పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ కే.చంద్ర శేఖర రావు, కలక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో ప్రమాదంలో స్వాతంత్ర్య సమరయోధుల లక్ష్యాలు: జంగాల

విశాలాంధ్ర-గుంటూరు : మహా త్మాగాంధీ, అల్లూరి సీతారామ రాజు, కమ్యూనిస్టు అగ్రనేతలు ఏబీ బర్ధన్, చంద్ర రాజేశ్వరరావు తది తర నాయకులు పోరాడి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, వారు ఆనాడు ఏ లక్ష్యాల కోసం పోరాటం చేశారో నేడు మోదీ పాలనలో ఆ లక్ష్యాలు ప్రమాదంలో పడ్డాయని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుంటూరు మల్లయ్యలింగంభవన్ వద్ద జాతీయ పతాకాన్ని జంగాల అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అధ్యక్షత వహించారు. జంగాల మాట్లాడుతూ నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశ సంపదను అదానీ, అంబానీలకు అప్పజెబుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. మణిపూర్ హింస, మహిళలు, బడుగు, బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ విధానాల కారణంగా దేశ స్వాతంత్ర్యాన్ని కోల్పోతున్న దశలో సీపీఐ ఆధ్వర్యంలో దేశాన్ని కాపాడండి... రాష్ట్రాన్ని రక్షించండి... అనే నినాదంతో ఈ నెల 17వ తేది నుంచి సెప్టెంబర్ 8వ తేది వరకు బస్సు యాత్ర చేపట్టడం జరిగిందని, ఈ యాత్రలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, ఇప్టా జాతీయ కార్యదర్శి గని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు చినిపోతుల శ్రీనివాస్, చల్లా మరియదాసు, సీపీఐ నగర సమితి సభ్యులు నూతలపాటి చిన్న, పి.జగన్నాథం, యోగయ్య, రాగం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో:

గుంటూరు నగరంపాలెం వద్ద ఉన్న మస్తాన్ దర్గా సెంటర్‌లో ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) స్టాండ్ వద్ద 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కూరకుల రాంప్రసాద్, మంగా శ్రీనివాస్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్టాండ్ అధ్యక్షుడు ముస్తఫా, ఉపాధ్యక్షులుగా శ్రీను, కార్యదర్శి అస్లాం భాయ్, సహాయ కార్యదర్శి శివలింగ ప్రసాద్, కోశాధికారి కరిముల్లా, సలహాదారుడు బాజీ పాల్గొన్నారు.

జెండా ఎగురవేసిన పవన్‌కళ్యాణ్

విశాలాంధ్ర-మంగళగిరి : భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి జైహింద్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో పాటు పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేశ పురోభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులందరూ కుల, మత, వర్గ, రాజకీయ వైషమ్యాలను విడనాడి భారత సార్వభౌమత్వాన్ని సమగ్రతను కాపాడుతూ.. దేశ పురోభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా, ఫార్మసీ, జూనియర్ కళాశాలలో పంద్రాగస్టు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా 100 మీటర్ల జాతీయ జెండాతో యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారం రోజుల స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన డిబేట్, మాక్ పార్లమెంట్, క్విజ్, డ్రాయింగ్, హ్యాండ్ పేయింటింగ్, ఎలక్యూషన్, షార్ట్‌ఫిల్మ్‌లో సత్తాచాటిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, లారా ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ జె.మోహనరావు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో: 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి(ఎఫ్ఏసీ) కె.ఝాన్సీ లక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ ఎం.సీతారామయ్య, లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, ఎన్.నాగిరెడ్డి, కె.రమాదేవి, టి.గిరిధర్ కుమార్, పి.సత్యశిరీషా, జె.వెంకటేశ్వరరావు, ట్రైపిస్టు కె.శ్రీనివాసరావు, జి.రాజేష్, జూనియర్ అసిస్టెంట్ వై.బ్రహ్మయ్య, పఠాన్ నజురుద్దీన్ ఖాన్, టి.విజయ్ కుమార్, సుబ్బారావు, వెంకాయమ్మ, జె.పర్వీన్ సుల్తాన్, సుబ్బారావు, పి.కోటేశ్వరి, ఎం.వెంకట్రావు, ఇ.శాంతి, సీహెచ్ వంశీకృష్ణ, జి.కళ్యా ణి, జి.అచ్చమ్మ, బి.కోటేశ్వరి, పి.సుధాకర్, పెన్షనర్ ఎస్ఎం సుభాని, జి.గురవయ్య, ఐటీ వింగ్ అధ్యక్షులు మాదాసు కిరణ్, వైసీపీ నాయకులు భాగ్యారావు, సుశీలరావు, గిరిరాము, సుదీర్, భాస్కర్, దుర్గా, మోహన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ఓ కార్యాలయంలో..

స్థానిక చంద్రమౌళినగర్‌లోని జాతీయ గణాంకాల కార్యాలయం(ఎన్ఎస్ఎస్ఓ)లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్ఆర్ఓ హెడ్.హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు రీజనల్ డైరెక్టర్ నాగమల్లేశ్వరరావు ముఖ్యఅతిథులుగా విచ్చేసి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పీవీ శ్రీనివాసులు, వాసిరెడ్డి రాజశేఖర్, సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్, జూనియర్ స్టాటిస్ ఆఫీసర్స్, సర్వే యన్యుమినేటర్స్ పాల్గొన్నారు.

పొగాకు బోర్డు కార్యాలయంలో:

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గుంటూరులోని పొగాకు బోర్డు ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు కార్యాలయ నిర్వహణలో కృషి చేస్తున్న సఫాయి కార్యకర్తలు, తోటమాలీలను సత్కరించారు. పొగాకు బోర్డు సెక్రటరీ, విభాగ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జమీల్ అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో:

మేడికొండూరు మండలం పేరేచర్లలోని గంజేషాహీద్ దర్గా ప్రాంతంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేషన లిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగము నేషనల్ వైస్ ఛైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ జాతీయ జెండా ఎగురవేశారు. గుంటూరులోని బస్టాండ్ దగ్గరలోని హరీష్ కాంప్లెక్స్‌లోనూ జెండా ఎగురవేశారు. రఫీ బేగ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ డీఐ కార్యాలయంలో:

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక చౌత్ర సెంటర్లోని ఉర్దూ డీఐ కార్యాలయంలో జరిగాయి. ఉర్దూ డీఐ ఎండీ ఖాసిం జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న మహనీయులందరినీ స్మరించుకోవటం స్వాతంత్ర దినోత్సవ రోజున మన అందరి కర్తవ్యం అన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ మనందరం దేశాభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వివా, వీవీఐటీలో: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ గుంటూరు గ్రూప్ హెడ్‌క్వార్టర్ కమాండర్, కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివా, వీవీఐటీ ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు, దేశభక్తి గీతాలతో విద్యార్థులు అలరించారు. చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, డైరెక్టర్ లెఫ్టినేనెంట్ కమాండర్(రిటైర్డ్) కె.శ్రీనివాసరావు, వీవీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లిఖా ర్జున రెడ్డి, వివా ప్రిన్సిపాల్ సీహెచ్ సరళ, ఐబీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాధవి, కళాశాల ఎన్‌సీసీ అధికారులు బిబన్ బాషా, ఆళ్ల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నగరంలోని ప్రముఖ జనరల్ డాక్టర్ ఆర్.హరికృష్ణ, స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి జెండా ఎగరవేసి కార్యక్రమాలను ప్రారంభించారు. మరో అతిథి సజ్జా జనార్ధన రావు పది ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మంచి మార్కులు సాధించినందుకు నగదు పారితోషకం ఇచ్చి విద్యార్థులను అభినందించారు.

జైన్ హైస్కూల్‌లో : ఎంతో మంది వీరుల త్యాగఫలమే నేటి భారతీయుల స్వేచ్ఛ వాయువులు అని జైన్ హైస్కూల్ డైరెక్టర్ యం.డి.మున్ను అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి గీతాలను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భాష్యం విద్యాసంస్థల్లో : త్యాగధనులు పోరాట ఫలితమే స్వాతంత్ర్యమని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. మంగళవారం భాష్యం విద్యాసంస్థలలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. భాష్యం ఆర్టీసీ కాలనీ, ఎస్‌వీఎన్ కాలనీ, సాంబశివపేట, పట్టాభిపురం, గోరంట్ల, భాష్యం మెడక్స్, ఐఐటీ క్యాంపస్‌లలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు.

మంగళగిరి: భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. మంగళగిరి భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం జాతీయ జెండాను మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో జాలాది జాన్ బాబు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, నందం బ్రహ్మేశ్వరరావు, అన్నవరపు ప్రభాకర్, చిన్ని సత్యనారాయణ, ధారా గురునాథం, పంతగాని మరియదాసు, బుర్ల శ్రీనివాసరావు, గోహర్ జానీ, కరీముల్లా, శంకర్రావు, గుర్రంకొండ సత్యానందం వెంకటేశ్వరరావు, రమణ, సిద్దయ్య, సింహాద్రి వెంకటేశ్వరరావు, రంగా, ఆళ్ళమూడి హనోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరు: స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తుళ్లూరులో సి.పి.ఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని తాడికొండ నియోజకవర్గ సిపిపి కార్యవర్గ సభ్యులు జీవి రాజు ఆవిష్కరించారు. తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్, దేవుని దయ, సిఐటియు నియోజక వర్గ అధ్యక్షులు షేక్ నాగూర్ వలి, మహిళా సమయ్య నాయులు రత్నకుమారి, సుమలతా తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి: స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు తాడేపల్లి సిపిఐ కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ తాడేపల్లి మండల కార్యదర్శి ముసునూర్ సుహాస్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సినియర్ నాయకులు మునగాల రామారావు, శీలం శ్యామ్, శీలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు: దేశానికి స్వాతంత్రం వచ్చి 77 వసంతాల నేపథ్యంలో దేశంలో ఇంకా అట్టడుగు వర్గాల వారికి సమన్యాయం, హక్కులు అందలేదని పొన్నూరు నియోజకవర్గం ఏఐటీయూసీ నాయకుడు ఆరేటి రామారావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ సెంటర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో యూనియన్ నాయకులతో కలిసి జెండాను ఎగరవేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మిక్కిలి బాబురావు, ఉపాధ్యక్షుడు వెంకయ్య, ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడు జంపని గోవింద రాజు, ఏఐటీయూసీ జిల్లా కమిటీ అధ్యక్షుడు జి ఏడుకొండలు నాగరాజు బాజీ సుధీర్ ప్రసాద్ మణికంఠ సుబ్బయ్య ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వైద్యం : స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా పిలుపునిచ్చారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్స వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. 15వ డివిజన్‌లోని పాఠశాలలో ఆ డివిజన్ కార్పొరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ పాఠశాల అధ్యక్షులు అబ్దుల్ కర్నుమా, వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

తాడికొండ: పొన్నెకల్లు సిపిఐ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి . గ్రామ కార్యదర్శి రామినేని రామారావు జెండా ఆవిష్కరణ చేశారు. పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాల శివ శంకర్రావు మాట్లాడారు. మతతత్వ బిజెపి నిరంకుశ విధానాలను ఎండగట్టారు. ఈనెల 17 నుండి రాష్ట్రంలో జరగనున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియుసి రాజధాని ప్రాంత కార్యదర్శి జీవి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా ప్రధాన కార్యదర్శి కంభంపాటి దేవుని దయ, షేక్ నాగుల మీరా, కోటా రత్నకుమారి, బండి సాంబయ్య పాల్గొన్నారు.

తెనాలి : తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గీతాంజలి శర్మ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో తన పరిధిలో డివిజన్‌లో అన్ని పథకాలను, మిగిలిన వాటిని పూర్తి చేస్తామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రేరణతో అందరూ దేశం కోసం కృషి చేయాలన్నారు. శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ తెనాలి, శివాజీ చౌక్‌లో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం ఇచ్చారు. ఎమ్మెల్యే శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలు అధికారులు శివాజీచౌక్‌లో ఆయనకు పూలదండలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

తెనాలి ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచిరాజు రామకృష్ణ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి బొమ్మదేవర వెంకటేశ్వరరావు, హృదయరాజ్, పెన్షనర్స్ పాల్గొన్నారు. తెనాలి తహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ రవి జాతీయపతాకాన్ని ఎగురవేశారు. తెనాలి రిజిష్టారు కార్యాలయం, మండల కార్యాలయం, కళాశాలల్లో, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగుర వేసి స్వాతంత్ర్య దినోత్సవం ప్రధాన్యతను తెలియజేశారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని అన్ని గ్రామాల సచివాలయాలు, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు నందు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయం నందు ఎంపిపి మేకల శారదాశ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్ నందు సిఐ దార్ల జయకుమార్, శ్రీచక్ర సిమెంట్స్ నందు జిఎం సైదారెడ్డి, జిల్లా పరిషత్‌పాఠశాల నందు జడ్పీటిసి షేక్ షఫి, పంచాయతీ కార్యలయం నందు ప్రమీలాతేజనాయక్ జాతీయజెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య అమరవీరులను స్మరించుకున్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: కాకతీయ సేవా సమితి కమ్మ బాలికల వసతి గృహంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు గడిపూడి వెంకటరాయుడు జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా కాకతీయ ట్రస్ట్ హైదరాబాద్ వారి తరఫున కార్యదర్శి గూడూరు. సత్యనారాయణ, జస్టిస్ చల్ల. కోదండరాం,(చీఫ్ అడ్వైజర్) ఏ.పి.పి.ఎస్.ఈ సర్వీస్ కమిషన్ మాజీ అధ్యక్షులు పెన్నమనేని. ఉదయ భాస్కర్, ముఖ్య వ్యాపారవేత్త శ్రీ కాట్రగడ్డ. శ్యాంబాబు, హైమావతి, దంపతులు పాల్గొన్నారు కాకతీయ సేవాసమితి కార్యదర్శి పోట్ల. రాధ కృష్ణమూర్తి, వందన సమర్పణ చేశారు. రైల్వే బోర్డు సభ్యులు గోరంట్ల. సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో గడిపూడి. విశ్వనాథం, పరమేశ్వరరావు, చెమట. గురవయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

రెంటచింతల: 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల సచివాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడగా, జాతీయ పతాకాలతో దేశభక్తి గేయాలను ఆలపిస్తూ విద్యార్థులతో వీధులలో ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని పంచాయతీ కార్యాలయం, సచివాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో, రామ మందిరం వద్ద, ప్రధాన రహదారి ప్రక్క నిర్వహించిన పంద్రాగస్టు వేడుకలలో పలువురు నేతలు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ పూజల పుష్పవతి, మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఏచూరి వెంకట సైదయ్య మాట్లాడారు. కార్యక్రమాల్లో వైసీపీ మండల అధ్యక్షుడు పూజల రామయ్య,ప్రముఖ నాపరాయి వ్యాపారవేత్తలు కట్టమూరు వెంకట నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, ఉమా,కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు, గుండా వెంకటేశ్వర్లు, నాళం బాబు, గుంటక కాశిరెడ్డి పాల్గొన్నారు.

నూజెండ్ల: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మేడమ్ జయరామిరెడ్డి మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయం నందు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రాచారి, తహసిల్దార్ మధుబాబు, జెడ్పీటీసీ సభ్యులు జడ్డా సుబ్బులు, రామయ్య, ఈఓపిఆర్‌డి రవికుమార్, ఆయుష్ వైద్యాధికారి ఆర్ శ్రీనివాస్, సర్పంచ్ కంచర్ల బాబు, కార్యాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గి: మండలంలోని ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలు,పాఠశాలలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యేచూరి సునీత, పోలీసు స్టేషన్‌లో ఎస్సై.శివ, సొసైటీలో అధ్యక్షుడు కె.రామ్మోహన్ రావు, గ్రంథాలయంలో అధికారి పి.వేణు గోపి, సచివాలయాల్లో ఆయా సర్పంచ్‌లు, పాఠశాలలో ఆయా ఛైర్మన్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, యేచూరి సాయి శంకర్, ఎంపీడీవో కె.సమతా వాణి, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఏఓ.అమీర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ.ఇస్తేరురాణి, విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది, సొసైటీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాచర్ల: పట్టణంలోని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్య

అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే పట్టణంలో గౌతమ్ హై స్కూల్ క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన అందించటం అభినందనీయమన్నారు. పాఠశాల నిర్వహకులు డి సరోజ, డి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల గొప్పతనాన్ని వివరించారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్, కమిషనర్ రమణ బాబు, షేక్ ఖాసిం, పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి వైస్ ప్రిన్సిపాల్ హేమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంకొండ: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్, ఎండిఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వతంత్రాన్ని తీసుకువచ్చిన ఎందరో మహానుభావుల ఘనతను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శావల్యాపురం: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ జాన్ సైదులు, పోలీస్ స్టేషన్ ఎస్ఐ తిరుపతి రావు, ఎంఆర్సీలో ఎంఈవో మద్దికుంట సాంబశివరావు, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం వాసుబాబు, పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్లు రంతు శ్రీనివాసరావు, మొనపాటి శ్రీనివాసరావు, పూరేటి నాగేశ్వరరావు, మల్లాపరపు విశ్రాంతం, పాపసాని విజయలక్ష్మి,గుంటూరు నాగమల్లేశ్వరి, పోపూరి జ్యోతి, బోడాల వీరాంజి, తిరివీధి శివకుమారి, తన్నీరు భారతి జాతీయ జండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో పేరుమీన శీతారామయ్య, ఈఓ పిఆర్డి సుగుణ, సర్పంచ్ యాగశిరి చెన్నమ్మ, వైస్ ఎంపిపి రంగారావు, కోఅప్షన్ మెంబర్ హుస్సేన్, ఎంపిటిసిలు లింగా శ్రీనివాసరావు, పోతురాజు, గ్రామస్తులు చిట్టేటి రవి, మోహన్ చంద్, ఏరుకలరెడ్డి, పాల్గొన్నారు.

యడ్లపాడు: తహశీల్దార్, ఎంపిడిఓ తదితర కార్యాలయాలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. లింగారావుపాలెం జడ్పీహెచ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కెవి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వేడుకలలో విద్యా కమిటీ ఛైర్మన్ ఎస్ కె మీరావలి జండాను ఎగురవేశారు. గత సంవత్సరం ఈ పాఠశాలలో 10వ తరగతి లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 45 వేల రూపాయలు నగదు బహుమతులు అందచేశారు. గ్రామ పెద్దలు ఆలోకం పెద్దబ్బాయి, తోకల లక్ష్మీ నారాయణ, గోగడ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి: దేశ స్వతంత్ర పోరాటంలో ఎఐటీయూసీ పాత్ర ఎనలేనిదని సిపిఐ గురజాల నియోజకవర్గం కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపురం సిపిఐ మండల కార్యాలయం వద్ద 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎఐటీయూసీ నాయకులు వేముల వెంకటరెడ్డి ఆవిష్కరించారు. సిపిఐ కార్యదర్శి కొమెర వెంకటరావు, ఎడ్ల భాస్కర్, ప్రతిపాటి వెంకట నాగరాజు, షేక్ గాలేసా, టి శ్రీరాములు, కోళ్లూరు నరసింహారావు, రామయ్య , లంక శాంతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి బై పాస్ రోడ్డులో నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో టీడీపీ 2వ వార్డ్ అధ్యక్షులు కోగంటి వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, సీనియర్ నాయకులు కళ్ళం బాపిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు అన్నెం కుసుమ, యార్లగడ్డ గడ్డ ప్రసాద్, కొత్తపల్లి నాగేశ్వరరావు, దేవినేని శివరామకృష్ణ, కంతేటి విజయ్, నాగిరెడ్డి, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, గోపాలరావు, అడపా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకూ స్వాతంత్ర్య ఫలాలు అందాలి..

సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి

విశాలాంధ్ర-వినుకొండ: దేశ స్వాతంత్ర్య ఫలాలు కొందరికే దక్కుతున్నాయని, నిరుపేద దళిత బలహీన వర్గాలకు అందరికీ సమానంగా అందడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. వినుకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పట్టణంలో శివయ్య భవన్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా శివయ్య భవన్‌పై త్రివర్ణ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో త్యాగధనులు బ్రిటిష్ తెల్లదొరలతో జరిగిన సుదీర్ఘ పోరాటంలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించారన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి, సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్, మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, బాలగంగాధర తిలక్, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అష్ఫ కుల్లా ఖాన్, లాలాజపతిరాయ్ తాంతియాతోపే, నానాసాహెబ్ గోపాలకృష్ణ గోఖలే, దాదాభాయి నౌరోజీ, గోవింద వల్ల పంత్, చంద్ర శేఖర్ ఆజాద్, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, చిత్తరంజన్ దాస్, సరోజినీ నాయుడు, బిపిన్ చంద్రపాల్, సుభాష్ చంద్రబోస్, రాజేంద్రప్రసాద్ ఇలా ఇంకా అనేకమంది మహోన్నతులు తెల్లదొరలు ఈ దేశాన్ని విడిచిపెట్టి వెళ్లిపోవాలని సుదీర్ఘ పోరాటాలు నిర్వహించారని అన్నారు. 1925లో స్థాపించిన భారత కమ్యూనిస్టు ఉద్యమం కూడా స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. యువ కమ్యూనిస్టులు మొట్టమొదటిసారిగా సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ఎలుగెత్తి చాటారని అనేక మంది నిర్బంధ జైలు జీవితాలు అనుభవించారని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్య ఫలాలు కొందరికే దక్కుతున్నాయని, నిరుపేద దళిత బలహీన వర్గాలకు అందరికీ సమానంగా అందడం లేదని అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని పాలకులు తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. మత ఉన్మాదం, నిరంకుశ పాలన, అరాచక విధానాలు బలహీన వర్గాల పై దాడులు హింస చెల్లరేగిపోతున్నాయని వీటిని అరికట్టడం కోసం మేధావులు, అభ్యుదయవాదులు, లౌకికవాదు లు, ప్రజాస్వామ్యవాదులు ఏకం కావాల్సిన సమ యం ఆసన్నమైందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భారత కమ్యూనిస్టులుగా దేశంలోని బడుగు దళిత బలహీన వర్గాలకు పేద బడుగు మైనారిటీ ప్రజలకు నిరంతరం వారికి అండగా ఉంటూ దేశ ఐక్యత కోసం అభివృద్ధి కోసం మతసామరస్యం కోసం ప్రజాస్వామ్యం, రాజ్యాం గం పరిరక్షణ కోసం నిరంతరం పాటు పడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్య దర్శి రైతు నాయకులు ఉలవలపూడి రాము, సీపీఐ బొల్లా పల్లి ఈపూరు వినుకొండ నూజెండ్ల మండల కార్యద ర్శులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఊట్ల రామారావు, బూదాల సాగర్ బాబు, ఏ పవన్ కుమార్, షేక్ కిషోర్, పేరు పోగు మార్కు, కే మల్లికార్జునరావు, పి.వెంకటేశ్వర్లు, మహమ్మద్ అలీ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

దేశ భక్తుల స్ఫూర్తితో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: దేశభక్తుల స్ఫూర్తితో మన మంతా ముందుకు సాగినప్పుడే స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన దేశభక్తులకు గౌరవం ఇచ్చిన వారవుతామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుతగా ఎమ్మెల్యే వైసీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సభకు. తాసిల్దార్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా అన్ని కులాలు అన్ని మతాలు కలిసి స్వాతంత్ర దినోత్సవ పండుగను జరుపుకోవడం భారతదేశానికి ఎంతో గర్వకారణం అన్నారు. కోర్టు ఆవరణలో జడ్జి యు.రామ్మోహన్ రావు జాతీయ జెండాను ఆవిష్క రించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో విధులు సక్రమంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పలువురు ఉద్యోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కమిషనర్ డి.వెంకయ్య, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస రావు, శానిటరీ అధికారి చెన్నకేశవులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆర్టీసీ గ్యారేజ్ లో డిఎం. బి.కోటేశ్వర నాయక్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘం నేతలు, కార్మికులు పాల్గొన్నారు. టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ సాంబశివరావు జండాను ఆవిష్కరించగా, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో, ఎల్ఐసిలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. టిడిపి కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కమిటీ సభ్యులు నలబోలు రామకోటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ సభ్యులు సిద్దయ్య, నియోజకవర్గ లీగల్ సెల్ కమిటీ అధ్యక్షులు టిడిపి మీసాల శ్రీనివాసరావు, నియోజకవర్గంలో టీడీపీ నాయకులు ముంద్రు సుబ్బారావు, సౌదగర్ జానీ భాష, రోడ్ల వీరాంజనేయరెడ్డి, నక్క వీరారెడ్డి, కర్ణాట వెంకటేశ్వర రెడ్డి, సోమేపల్లి బ్రహ్మయ్య, దస్తగిరి,అజీజు ఆచారి,పాల్గొన్నారు. అలాగే స్థానిక జామియా మసీదు వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జెండాను ఎగురువేశారు. ఈ కార్యక్రమంలో ముత్తవల్లి షేక్ మస్తాన్ వలి, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు హాఫీజ్, అద్దంకి గౌస్ బాషా పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుర స్కరించుకొని మువ్వన్నెల జెండా రెపలాడింది. మంగళ

వారం ప్రభుత్వ కార్యాలయాలు. వివిధ సంస్థలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిలకలూరిపేట సీపీఐ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పేలూరి రామారావు, తాళ్లూరి బాబురావు, నాయుడు శివకుమార్, గాత్రం భగత్ సింగ్, సుంకర రత్తయ్య, ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, మేష పోగు జయరావు, బోయలపల్లి చిన్న యోగయ్య, బి లలిత కుమారి, తోటా నరసమ్మ, వెంకటేశ్వరి, బొంతా భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ ఐజీ మున్సిపల్ హైస్కూల్లో, తాపీ వర్కర్స్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకం ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు. అర్బన్ పోలీస్ స్టేషన్లో అర్బన్ సీఐ జి రాజేశ్వరరావు, రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ అచ్చయ్య, ఎస్‌ఐలు, సిబ్బంది జెండా పండుగ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి సుజాత జెండాను ఆవిష్కరించారు. ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు జాతీయ పతాకాలను ప్రదర్శించారు. వేద పాఠశాలలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల యందు జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. పాఠశాల మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఎం.సురేంద్ర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే సుధ, ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు. కావూరు గ్రామంలోని ఏకలవ్య కాలనీలోని కమ్యూనిటీ హాలు వద్ద జాతీయ జెండాను గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు శ్రీను నాయక్ ఎగరవేశారు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగి మంత్రునాయక్‌ను సన్మానించారు. కార్గిల్ వీర్ షేక్ మస్తాన్‌వలి ఇండియన్ గ్యాస్ ఏజన్సీ కార్యాలయంవద్ద నిర్వాహకుడు షేక్ మహబూబ్ సుభానీ జాతీయ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ పతకాన్ని పార్టీ సీనియర్ నాయకుడు విడదల గోపి ఆవిష్కరించారు. టీడీపీ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, జనసేన పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లోక్ సత్తా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఘనంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ

అభిమానులు, నాయకులు పట్టణంలోని ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంతో పాటు, వివిధ ప్రాంతాల నుంచి భారీగా నాయకులు, అభిమానులు తరలివచ్చి మర్రి రాజశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని వాడవాడలా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపే భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యువకులు భారీ బైక్ ర్యాలీని పట్టణ వీధుల్లో నిర్వహించారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖుల్లో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, ఫుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకురాలు నూరి ఫాతిమా, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

జిల్లా ఉత్తమ వీఏఏగా పగడాల అశోక్

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని వి.అప్పాపురం రైతు భరోసా కేంద్రం నందు గ్రామ వ్యవసాయ సహాయకులు (వీఏఏ)గా విధులు నిర్వహిస్తున్న పగడాల అశోక్ విధి నిర్వహణలో అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ వీఏఏ గా ఎంపికై, జిల్లా క్రీడా ప్రాంగణము నరసరావుపేట పట్టణం నందు నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలులో జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వీఏఏ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రవిబాబు తెలిపారు. ఏడిఏ, ఏవో సుగుణా బేగం, ఏఈవో ఎలీషా, కార్యాలయ సిబ్బంది, తదితరులు అశోక్ కి అభినందనలు తెలియజేశారు.

ప్రసంసాప్రతం అందుకున్న అనిల్ శాస్త్రి

విశాలాంధ్ర-దుర్గి: నర్సరావుపేట కోడెల శివప్రసాద్ స్టేడియంలో మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపురేటర్ గా పనిచేస్తున్న మంగళగిరి అనిల్ శాస్త్రిని ఉత్తమ డేటా ఎంట్రీ ఆప్రరేటర్ గా ఎంపిక చేశారు. ఈమేరకు కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రసంసాపత్రం అందుకున్నాడు. ఉన్నతాధికారులు అడిగిన సమాచారం అనిల్ శాస్త్రి సకాలంలో అందించినందుకు గాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ డేటా ఎంట్రీ ఆప్ రేటర్ అవార్డుకు ఎంపిక చేశారు. కార్యాలయ సిబ్బంది, మండల విఆర్వోల అసోసియేషన్, విఆర్ఏలు అనిల్ శాస్త్రికి అభినందనలు తెలిపారు.

వీరభద్రుడికి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-గురజాల: అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏపిపి బండి వీరభద్రుడుకి మంగళవారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండి వీరభద్రుడికి ప్రశంసా పత్రం అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డు అందుకున్న ఏపిపి బండి వీరభద్రుడిని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ బడేజాని, సిపిఐ పట్టణ అధ్యక్షుడు అన్నపురెడ్డి పిచ్చయ్య తదితరులు అభినందించారు.

ప్రజాహితం కోరే పౌరుషాల పురిటిగడ్డ పల్నాడు జిల్లా : మంత్రి

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా అంటేనే అన్ని వర్గాల ప్రజల హితం కోరే పౌరుషాల పురిటి గడ్డగా కీర్తి ప్రతిష్టలు గాంచిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పల్నాడు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో మంగళవారం జరిగిన 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తొలుత కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం లు ఇన్ ఛార్జ్ మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్టేడియంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, ఆగస్టు 15 వేడుకల

సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనం తరం జిల్లా ప్రగతిని కొనియాడుతూ సంక్షేమ, అభివృద్ధిపై మంత్రి కారుమూరి ప్రసంగించారు. కార్యక్రమంలో వినూత్న రీతిలో ఏర్పాటు చేసిన సంక్షేమ అభివృద్ధి శకటాల ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. వేడుకల సందర్భంగా పలువురు ప్రదర్శించిన విన్యాసాలు, విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించి, ఉత్తమ సేవలను అందించిన అధికారులకు సేవా పురస్కారాలను, అవార్డులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. నరసారావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్‌లు కలిసి స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలను పరామర్శించి సత్కరించారు. వేడుకల్లో సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించి, ఉత్తమ స్టాల్స్, శకటాల ప్రదర్శనకు వేడుకల్లో పాల్గొన్న ఎన్.సీ.సీ, వివిధ స్కూళ్ళ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉత్తమ ఎన్.జీ.ఓలకు, ప్రభుత్వ అధికారులకు ప్రశంసా పత్రాలను అందించి, వారితో ఫోటోలను దిగారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల కాశయ్యకు రామకృష్ణ పరామర్శ

విశాలాంధ్ర - మంగళగిరి: సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మూడు రోజుల క్రితం బైక్ డ్రైవ్ చేస్తూ వడ్డేశ్వరం దగ్గర బండి స్కిడ్ అయ్యి కింది పడటంతో తొంటికి సంబంధించిన నరం చిట్లటం వల్ల,మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్లో ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ మంగళవారం సాయంత్రం ఎయిమ్స్ హాస్పిటల్‌లో ఆయన్ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మంగళగిరి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, రేఖాకృష్ణార్జునరావు బోధి, గోలి మధు, సీపీఎం సీనియర్ నాయకులు, జొన్న శివశంకరరావు, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రొంపిచర్ల: మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజే శారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో గత ఏడాది పదవతరగతిలో 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆర్ ఎంపి వైద్యులు మెండు సత్యనారాయణ నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. స్థానిక సెయింట్ ఫిలోమినాస్ స్కూల్ విద్యార్థులు గ్రామంలో భారీ జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.అంకారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గడ్డం బాలనాగమ్మ, పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ సిహెచ్ సురేష్ బాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, ఎంపిపి (న్యూ) స్కూల్ లో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ సాధం హుస్సేనయ్య, మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో వైద్యాధికారిణి డా.స్వాతి, గ్రామ పంచాయతీ కార్యాలయములో ఎంపిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మండలంలో పంచాయతీ కార్యాలయాలల్లో ఆయా గ్రామ సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండలంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎండిఓ కె.మ్యాథ్యూబాబు తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట పురపాలక సంఘం

ROC.No : 370/Works/2022/E1 Date : 15.08.2023

E-Procurement Notice

I) 1. Number of Works : 17 (Recall-10 and New -7)
2. Estimate Contract Value : Rs. 1,33,47,507/-
3. Name of Work : Construction of Roads,Drains & Culverts at various places in Chilakaluripet Municipality under GGMP, 15th FC and General funds
4. Bid Document Download Start Date : 16.08.2023 11.00 AM
5. Bid Document Download End Date : 23.08.2023 4.00 PM
6. Bid Submission closing date : 23.08.2023 4.30 PM
7. Name and address of the office : Sri.Ch.Govinda Rao, Commissioner, Chilakaluripet Municipality Ph: 08647-253994. 9849906585

For other details visit https:\tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Ch.Govinda Rao, Commissioner
Chilakaluripet Municipality

ప్రజల మనుగడ ప్రశ్నార్థకానికి పాలకులే కారణం

విశాలాంధ్ర-అమరావతి: ప్రజాస్వామ్య దేశంలో దేశ ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా తయారవ్వటానికి నేటి పాలకుల కారణమని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బైరా పట్నం రామకృష్ణ, ఏరియా సీపీఐ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు, ఏరియా నాయకులు శరణ విజయ అన్నారు. మండల

పరిధిలోని వైకుంఠపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన సిపిఐ శాఖ సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సోగా రాయప్ప అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతు దేశ్ కు బచావో మోదికు హటావో అనే నినాదంతో ఈ నెల 17 నుండి వచ్చే నెల 8వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర సిపిఐ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రలను జయప్రదం చేసే దాంట్లో ప్రజలు యావన్మంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీ నరసరావుపేటలో జరిగే బస్సుయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఈ ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు , కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం వైకుఠపురం సిపిఐ శాఖ కార్యదర్శిగా నండూరు జోజి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో మండల కార్యాదర్శి కారంపూడి చెన్నకేశవరావు తదితరులు ప్రసంగించారు.

సిస్టర్ విన్నరస్సికి ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-అమరావతి: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లోని కోడెల శివప్రసాదరావు పరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ సుపీరియర్ అయినటువంటి సిస్టర్ విన్నరస్సికి సామాజిక సేవ విభాగంలో ఉత్తమ అవార్డు, ప్రశంస పత్రమును జిల్లా ఇంచార్జ్ మంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జరిగింది.

Notice
Before the Hon'ble AP Endowments Tribunal :: Amaravathi at Pedakakani (Vil & Md), Guntur Dist.
O.A.No: 43/2021

Between:
Sri Vireswara Swamy temple, Gurazala (Town&Md), Guntur Dist, presently Palnadu Dist.,rep. by it's Executive Officer **- Petitioner**
And
Smt.Kukkamudi Mariyamma -Respondent
To,
Kukkamudi Mariyamma,W/o. China Kotaiah, R/o S.C.Colony, Gurazala (Vil&Md), Guntur Dist.,Presently Palna du Dist.

పై నెంబరు **O.A** లో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్ట్/ ట్రిబ్యునల్ వారి నుండి నోటీసులు పంపినను మీకు ముట్టనందున మీ నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ట్రిబ్యునల్ వారు **ది:05-09-2023కి** వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున **ఉ.గం.10:30ని.లకు** పై ట్రిబ్యునల్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:05-09-2023

Dodla Sujatha,
Advocate for Petitioner,
Standing council for Endowments
Guntur.

Notice
Before the Hon'ble AP Endowments Tribunal :: Amaravathi at Pedakakani (Vil & Md), Guntur Dist.
O.A.No: 52/2021

Between:
Sri Venkateswara & Anjaneya swamy Vari Devasthanam, Gottimukkala Village, Gurazala (Md), Guntur Dist, presently Palnadu Dist, rep. by it's Executive Officer **- Petitioner**
And
Velpula Peda Yesobu - Respondent
To,
Velpula Peda Yesobu, S/o.Yakobu, R/o.Samadanampet, H/o. Gottimukkala Village , Gurazala (Md), Guntur Dist., Presently Palnadu Dist.

పై నెంబరు **O.A** లో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్ట్/ ట్రిబ్యునల్ వారి నుండి నోటీసులు పంపినను మీకు ముట్టనందున మీ నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ట్రిబ్యునల్ వారు **ది:05-09-2023** కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున **ఉ.గం.10:30 ని.లకు** పై ట్రిబ్యునల్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:05-09-2023

Dodla Sujatha,
Advocate for Petitioner,
Standing council for Endowments
Guntur.

Notice
Before the Hon'ble AP Endowments Tribunal :: Amaravathi at Pedakakani (Vil & Md), Guntur Dist.
O.A.No: 49 /2021

Between:
Sri Bugga Malleswara Swamy Vari Devasthanam, Daida Village, Gurazala (Md), Guntur Dist, presently Palnadu Dist, rep. by it's Executive Officer **- Petitioner**
And
Nukabattina Bala Souri - Respondent
To,
Nukabattina Bala Souri,S/o . Pitchaiah, Daida Village, Gurazala (Md), Guntur Dist., Presently Palnadu Dist.

పై నెంబరు **O.A** లో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్ట్/ ట్రిబ్యునల్ వారి నుండి నోటీసులు పంపినను మీకు ముట్టనందున మీ నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ట్రిబ్యునల్ వారు **ది:05-09-2023** కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున **ఉ. గం.10:30ని.లకు** పై ట్రిబ్యునల్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:05-09-2023

Dodla Sujatha,
Advocate for Petitioner,
Standing council for Endowments
Guntur.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం స్వతంత్ర్యది నోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక కోర్టు భవనాల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి శుభవాణి జెండాను ఆవిష్కరించగా.. జూనియర్ సివిల్ జడ్జి శాంతి, న్యాయవాదులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ జెండాను ఆవిష్కరింగా...ఎంపిపి మేకా ఆనందకుమారి, సర్పంచ్ మల్లా అంజమ్మ, ఈఓఆర్డీ షేక్ గౌస్ మొహిద్దీన్ ఆలీ, ఎంఈఓ-2 వెంకటరామయ్య, ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సంధ్యశ్రీ జెండాను ఆవిష్కరించగా, వీఆర్ఓ, వీఆర్ఏ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు స్టేషన్, ఎక్సైజ్ పోలీసు స్టేషన్, రిజిస్ట్రేషన్ కార్యాలయం, బ్యాంకుల వద్ద జెండాను ఆవిష్కరించారు. వైసీపీ కార్యాలయం వద్ద ఆమంచి కృష్ణమోహన్, టీడీపీ కార్యాలయం వద్ద జెండాను నాయకులు ఆవిష్కరించారు. మండలంలోని పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు.

అద్దంకి ; భారతదేశ 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం అద్దంకిలో ఘనంగా జరుపుకున్నారు. అద్దంకి రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో జాతీయ జెండాను యూనియన్ అధ్యక్షులు చిలకా ఏసు ఆవిష్కరించారు. ఈసందర్భముగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణలర్పించిన త్యాగమూర్తుళనులను స్మరించుకున్నారు.కార్యక్రమంలో ఎఐటియూసి అద్దంకి మండల అధ్యక్షులు కెఎల్‌డి,ప్రసాద్,రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు అంగలగుర్తి గురవయ్య,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి ; 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న సచివాలయం వద్ద ఉద్యోగులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. 19,20 వార్డుల కౌన్సిలర్‌లు యేజెండ్ల నాగరాజు,గుంజి కోటేశ్వరరావులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.సచివాలయ ఉద్యోగులు జాతీయ గీతాన్ని ఆలపించారు.

నిజాంపట్నం : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపట్నం ఎక్స్ సర్వీస్ మెన్ అసోషియేషన్ కార్యాలయంలో ఆర్డినరీ కెప్టెన్ షేక్ సుల్తాన్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ గౌస్ ఆధ్వర్యంలో మాజీ సైనికులు, స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి, ఎంపీటీసీ నాజర్ ఖాన్, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ నెహ్రూ బాబు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శేషు గోపాలం, నిజాంపట్నం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రమేష్, అడవులదీవి పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకట రవి, మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలల్లో సర్పంచులు,సెక్రటరీలు, మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తదితరులు జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకున్నారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.

వేమూరు : 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎల్లమాటి మోహన్, జడ్పిటిసి గాజుల హేమలతలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రావణ్ కుమార్, వేమూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయంలో సిఐ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ వేమూరు రమేష్, వేమూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ సజ్జ లక్ష్మి తిరుపతమ్మ శ్రీనివాస్, వేమూరు మార్కెట్ యార్డ్‌లో యాడ్ చైర్మన్ ఉప్పు శిరీష శ్రీనివాస్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులు పొందిన విద్యార్థులకు ఇస్రో శాస్త్రవేత్త గాలి మీనా కుమారి వారి తల్లిదండ్రులు గాలి పిచ్చిమ్మ వెంకయ్య జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాలు అందించారు. అదేవిధంగా మండల గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కొరిశపాడు : రావినూతల గ్రామం ఎంపీపీ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు శీలం విజయ్ కుమార్ అధ్యక్షతన 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుక జరిగింది. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పులిపాటి వీరయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహక, నిఘంటువులు పలువురు దాతల సహకారంతో గ్రామస్తుల సమక్షంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి చాట్ల విజయ వీణ,మాజీ నేవీ సైనికుడు కారుసాల రామాంజనేయులు, మాజీ సర్పంచ్ చేబ్రోలు నాగేంద్రమ్మ, విద్యా సంస్థల అధినేత కారుసాల శ్రీనివాసరావు, పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పూనాటి శ్రీనివాసరావు, నాదెండ్ల శివరామకృష్ణ, చప్పిడి నాగేశ్వరరావు, రేపూరి ఎస్తేరు రాణి, పంచాయతీ బోర్డు మెంబర్లు గాలి సుబ్బారావు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చీరాల : ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల కారణంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందని విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశ గౌరవాన్ని పెంచాలని చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్డీఓ కార్యాలయం మునిసిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిజెండా ఎగురవేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంతంగా జీవనం కొనసాగించేందుకు తన వంతు సహకారం ఉంటుందని స్వాతంత్ర ఫలాలు కింది స్థాయి వర్గాలకు అందేలా అధికారుల చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్,రెవిన్యూ డివిజన్ అధికారి సరోజినీ,మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,తహసీల్దార్ ప్రభాకర రావు,డీఎస్పి ప్రసాదరావు,చీమకుర్తి బాలకృష్ణ,గుంటూరు ప్రభాకరరావు, మునిసిపల్ కమిషనర్ రామచంద్రరెడ్డి,డిఈ ఐసయ్య, ఏఈలు మునిసిపల్ సిబ్బంది,వార్డు ఇంచార్జీలు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల పురోభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి

- జిల్లా ఇంచార్జీ మంత్రి కొట్టు సత్యన్నారాయణ
- ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : పురోభివృద్ధిలో పయనిస్తున్న బాపట్ల జిల్లాను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ప్రజా ప్రతినిధులు, యంత్రాంగం, ప్రజలు ఐక్యంగా కృషి చేయాలని ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలో ఘనంగా జరిగింది. ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పుష్పమాలలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనమెక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఉపముఖ్యమంత్రితో పాటు కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఉన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులైన మరుప్రోలు వెంకటేశ్వరమ్మ, యారం అన్నమ్మలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, కలెక్టర్, ప్రజా ప్రతినిధులు కలుసుకుని మర్యాద పూర్వకంగా శాలువలు కప్పి సన్మానించి యుద్ధ వితంతువులు, అమరవీరుల కుటుంబాలలోని 18 మందికి 300 చదరపు గజాల చొప్పున ఇంటి నివేశన స్థలాలను పంపిణీ చేశారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేలా శకటాల ప్రదర్శనను అధికారులు నిర్వహించారు. వేడుకల ప్రాంగణంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. రంగురంగుల వస్త్రాలు, వివిధ వేషధారణలతో చిన్నారులు చేసిన నృత్యాలు ప్రజలను కనువిందు చేశాయి. మువ్వెన్నల జెండాలను చేతబూని చిన్నారులు చేసిన వివిధ ప్రదర్శనలు అబ్బురపరచాయి. జాతీయ పండుగలో చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో పోలీసు కవాతు మైదానం మార్మోగింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో ఉపముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎమ్ఐపీ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటానికి జిల్లా ఇన్ఛార్జి మంత్రి ప్రథమ బహుమతిని ప్రకటించగా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు ద్వితీయ బహుమతి, గృహనిర్మాణ శాఖకు తృతీయ బహుమతిని అందజేశారు. అలాగే సర్సాయపాలెం ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల నృత్యానికి ప్రథమ బహుమతి, చింతాయపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ద్వితీయ, కూచిపూడి నృత్యం చేసిన తన్మయికి తృతీయ బహుమతులను అందజేశారు. తొలుత మంత్రి సత్యన్నారాయణ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం అమలులో బాపట్ల జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందన్నారు. 477 సచివాలయాల పరిధిలో గ్రామసభలు నిర్వహించి 4,76,819 మందికి ధృవీకరణ పత్రాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అలాగే ప్రభుత్వ సేవలను అత్యధికంగా అందించి రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా నాల్గవ స్థానం పొందిందన్నారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకంలో జిల్లా లక్ష్యాలు చేరుకోవడంలో యంత్రాంగం కృషిని అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల గృహాల నిర్మాణాలు పూర్తిచేయాలని లక్ష్యం కాగా 11,613 గృహాలు బాపట్లలో పూర్తి చేసి రెండవ స్థానం సొంతం చేసుకుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కింద 1.63 లక్షల కుటుంబాలలోని 2.82 మంది వేతన దారులకు ఉపాధి కల్పించామన్నారు. గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా ఒకేరోజు రెండు లక్షలు మొక్కలు నాటి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందడం సంతోషదాయకమన్నారు. బాపట్ల జిల్లా మరింత అభివృద్ధి చెందడానికి జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీల పనితీరును ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, మాజీ ఉప సభాపతి కోన రఘుపతి, జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్, అడిషనల్ ఎస్పీ మహేష్, బాపట్ల బుడా ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జున్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు,జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పోలీస్ శాఖ దిశ యాప్ డెమో

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖమంత్రి జిల్లా ఇంచార్జీ మంత్రి కొట్టు సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి 77 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకులకు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి , రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, అడిషనల్ ఎస్పీ పి.మహేష్ బాపట్ల జిల్లాకు చెందిన ఉన్నత అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం పెరేడ్ కమాండర్ ఏ.ఆర్ డీఎస్పీ ఏమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించారు. జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకటాలు జిల్లా ప్రగతిని, అభివృద్ధిని చాటాయి. స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన, సాహస విన్యాసాలు, కోలాటం, యోగా ప్రదర్శన ఆహ్వానితులను ప్రేక్షకులను ప్రత్యేకంగా అలరింపచేశాయి. జిల్లా పోలీస్ శాఖ ప్రదర్శించిన దిశ యాప్ డెమో ఆకట్టుకుంది. ఏదైనా ఆపద ఎదురైనప్పుడు దిశ యాప్ ఎలా ఉపయోగించాలి. ఉపయోగించిన అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులను ఏవిధంగా రక్షిస్తారు అనే విషయాన్ని డెమో ద్వారా వివరించారు. పోలీస్ శాఖలో చేసిన సేవలకు గుర్తుగా 12 మంది జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందికి రాష్ట్ర ఈప్రభుత్వం వివిధ పతకాలను ప్రకటించారు. జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్ పోలీస్ శాఖకు చేసిన సేవలకు గుర్తుగా మహోన్నత సేవా పతకం, సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్. వెంకటేశ్వర్లు పోలీస్ యాంత్రిక్ సేవ పతకం ప్రకటించారు. వీరితో పాటు 7 గురకు పోలీస్ సిబ్బంది సేవా పతకాలు, ముగ్గురికి డి.జి.పి కమెండేషన్‌లు పొందారు. వీరితో పాటు జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 39 మంది పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

బల్లికురవ : 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ మువ్వన్నెల జెండాను చేతబట్టి తమ దేశభక్తిని చాటుకున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ సచివాలయాలు పాఠశాలల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,అధికారులు,ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు,గ్రామ వాలంటీర్ లను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు.కొప్పెరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థులు దేశభక్తిని చాటే విధంగా నిర్వహించిన పలు సాంస్కృతికా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

యద్దనపూడి : 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయలు, పాఠశాలల వద్ద ఘనంగా నిర్వహించారు. ఎండిఓ కార్యాలయం వద్ద ఎండిఓ కృష్ణకుమారి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ వెంకటరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ మస్తాన్‌రావు, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓలు పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, గోపిలు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అనూక్, ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు మువ్వన్నల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పుణ్య ఫలితమే మనకు పూర్తి స్వాతంత్రం వచ్చిందని అమర వీరుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.అలాగే తరగతిలో బాగా చదివిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం స్వీట్లు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రావి శ్రీనివాస్‌రావు, ఆర్ఐ విష్ణు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలంలో ఆర్డీఓ జగన్నాధం పార్థ సారధి, తహశీల్దారు కార్యాలయంలో తాసిల్దార్ డీమల్లికార్జున రావు,సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డిఎస్పీ మురళి కృష్ణ ,సర్కిల్ కార్యాలయంలో :పట్టణ పరిధిలో ఎస్సై రజాక్, రూరల్ పరిధిలో సీఐ శివశంకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.వైసీపీ కార్యాలయంలో వైసీపీ యువనేత మోపిదేవి రాజీవ్, టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు జివి నాగేశ్వరరావు, జనసేన కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఇంచార్జీ మోపిదేవి శ్రీనివాసరావు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జండాను ఎగుర వేశారు.

బాపట్ల టౌన్ : మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆద్వర్యంలో విజయలక్ష్మి పురంలోని సంఘ కార్యాలయంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాపట్ల డీఎస్పీ టి.వెంకటేశులు. జాతీయ జెండాకి వందనం చేసి మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు హృదయ రాజు, సెక్రెటరీ తోట దుర్గా రావు, సుంకర శేషగిరి రావు, జెట్టి జోసెఫ్, కరిముల్ల మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

మార్టూరు: 77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల్లో పాఠశాలల్లో జాతీయ జెండా రెపరెపలాడింది ఇసుక దర్శి ఏలూరు క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుగుణమ్మ, మండల అధ్యక్షురాలు శాంతి బాయ్ సర్పంచ్ సునీత బాయిలు జాతీయ పథకాన్ని ఎగరవేశారు తాసిల్దార్ కార్యాలయం వద్ద మండల విద్యాశాఖ అధికారి ఎంసిహెచ్ వస్త్రం నాయక్ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా రాయల్ జూనియర్ కాలేజ్ నందు విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల బాపయ జెండాను ఆవిష్కరించారు.మండలంలోని కోలాలపూడి లో సర్పంచి మూరపాకుల సతీష్ కుమార్ జెండా ఆవిష్కరించారు.

చీరాల : చీరాల కోర్టు భవన సముదాయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుధ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం వెనుక అనేకమంది మహానుభావుల త్యాగాలు ఉన్నాయని గుర్తుచేశారు. బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి స్వాతంత్ర్యంతో భారతీయులు విముక్తలవడం జరిగిందన్నారు. అయితే ఇటువంటి మహోన్నతమైన ఘట్టం గురించి నేటి సమాజంలో అవగాహన తక్కువగా ఉందన్నారు. భారతదేశాన్ని ఆదర్శవంతంగా నిలిపేందుకు ప్రతి భారతీయుడు దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహాన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిషాద్‌నాజ్ , చీరాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్‌బాబు, న్యాయవ్యాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి ; భారతదేశానికి స్వాత్రంత్రం తెచ్చేందుకు ఆంగ్లేయులపై అలుపెరగని పోరాటాలు చేసి తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన త్యాగధనులను స్మరించుకోవాలని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను కృష్ణచైతన్య ఎగురవేశారు. అనంతరం పట్టణంలోని మెయిన్ బజారులో ఉన్న డివైడర్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ,వైస్ చైర్మన్ దేసు పద్మేష్,కమీషనర్ శ్రీనివాసులు, వార్డు కౌన్సిలర్‌లు,విద్యార్ధినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం : కర్లపాలెం శ్రీభార్గవి హైస్కూల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పేరాల వెంకటసురేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భారీ జాతీయ జెండాతో పాఠశాల నుంచి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల ర్యాలీలో మండల ప్రజలను ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయంలో కేశవనారాయణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శివయ్య, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ యారం వనజ, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

చెరుకుపల్లిలో : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కే.వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ ,మండల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావులు, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్టార్ బీమా భాయ్ జండా ఎగర వేసి వందనం చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలోనూ పంచాయితీ కార్యాలయాలలోను జెండా ఎగురవేసి స్వాతంత్రానికి కారణమైన త్యాగధనులను స్మరించుకున్నారు మండల ప్రజలు తమ తమ నివాసాలపై జాతీయ జెండాను ఎగురవేసి దేశం పట్ల భక్తి ప్రపత్తులను మొత్తం మీద మండలంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.

బాపట్ల టౌన్ : పేర్లి సునీల్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ లో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బాపట్ల పరిధిలోని 1 వ వార్డ్ రామకృష్ణ పురం లోని విద్యాసంస్థలలో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదర భావంతో వుండాలని, కుల,మత సామరస్యంతో కలిసి మెలిసి ఉండాలని కోరారు. కళాశాల చైర్మన్ పేర్లి సునీల్, నిర్మల్ రాజేష్, రత్నాకర్, కొండారెడ్డి అనిల్, జోస్ జాకబ్, సంపత్, ఆశా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎందరో త్యాగాల ఫలితం నేటి స్వాతంత్రం

కొల్లూరు: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కొల్లూరు మండలం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు . తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఏ శ్రీనివాసరావు, మండల్ పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఐ సత్యనారాయణరావు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రమావాతు విజయ, పోలీస్ స్టేషన్లో ఎస్సై జి రాజ్యలక్ష్మి జీవీఎస్ ఆర్ అండ్ జూనియర్ కాలేజీలో మాజీ ఎంపీపీ కనగా ల మధుసూదన్ ప్రసాద్ ,కొల్లూరు బాలుర ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ జ్యోతి, శ్రీమతి తలపనేని జయ లక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ ఆచార్యులు, పలు కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్‌కు సేవా పతకం

విశాలాంధ్ర - బాపట్ల : 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చందోలు కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ పోలీస్ సేవా పతకానికి ఎంపికైయ్యారు. ఈ నేపథ్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకలో సేవా పతకం అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ,ఎస్పీ వకుల్‌జిందాల్ చేతుల మీదగా ప్రసాద్ అందుకున్నారు. విధుల పట్ల అంకితభావం, కష్టించేతత్వం ఉన్న ప్రసాద్‌కు అవార్డు రావటంపై హర్షం వ్యక్తం చేసి పలువురు అధికారులు, స్వచ్ఛంధ సంస్థలు, మిత్రులు ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - వేమూరు : అపరిష్కరితంగా ఉన్నటువంటి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.కె కరీముల్లా డిమాండ్ చేశారు.మంగళవారం నియోజకవర్గ కేంద్రం వేమూరులో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భవన నిర్మాణ సంక్షేమ నిధి నుండి నిధులు ఖర్చు చేయకుండా ఆ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇసుకరేట్లు తగ్గించి సులువుతరం చేస్తామని హామీ ఇచ్చి, నేడు ఇసుక కు అధికంగా రేట్లు పెంచేశారన్నారు. ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మిక నిధి నుంచి కార్మికులకు అందాల్సిన పనిముట్లు, క్లైములు పెండింగ్లో ఉన్నాయని వీటిని తక్షణం పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తక్షణం ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, శ్రీనివాసరావు, శ్యాంసుందర్, పఠాన్ బాజీ ఖాన్, జి వెంకటేశ్వర్లు, కాసింఖాన్,ఆంజనేయులు,కే కృష్ణ, అచ్చయ్య, జ్ఞానరాజు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు ప్రభాకర్‌రావుకు పురస్కారం

విశాలాంధ్ర - చీరాలరూరల్ : విధులు నిర్వహించడంలో విశేష ప్రతిభ కనపరచిన తహశీల్దార్ జీవిగుంట ప్రభాకర రావుకు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రశంసా పత్రం అందించారు. డిఆర్ డిఏలో చీరాల మండలంలోని ఈపురుపాలెం వైఎస్ఆర్ కేపిలో సీసీగా పని చేస్తున్న ఎండ్లూరి సుబ్బారావుకు ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.బి అర్జునరావు చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అందించారు. వీరికి మండలంలోని అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

మతపర దాడులు అరికట్టండి

విశాలాంధ్ర - చీరాల : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77ఏళ్ళైన నేటికి దేశంలో బహుజన వర్గాలపై కులం మతం పేరిట దాడులు జరుగుతున్నాయని ఇప్పటికైనా పాలకులు రాజ్యాంగాన్ని కఠినంగా అమలు చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ దేశంలో కుల,మతవిద్వేషా లను కఠినంగా అణచివేయాలని,ఇన్నేళ్ల స్వాతంత్ర దేశంలో మణిపూర్ ఘటన కలచి వేసిందని అన్నారు.ప్రతి భారతీయ పౌరుడు స్వేచ్ఛ వాయువులు తీసుకొన్న రోజే నిజమైన స్వాతంత్రమని, మెరుగైన సమాజం కోసం ప్రతి భారతీయుడి కృషిచేయాలన్నారు.

ఉత్తమ ఈఈగా నల్లూరి మస్తాన్‌రావు

విశాలాంధ్ర-అద్దంకి ; 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపి సిపిడిసిఎల్ (ఉమ్మడి గుంటూరు,కృష్ణా,ప్రకాశం జిల్లా) స్థాయిలో ఉత్తమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నల్లూరి మస్తాన్‌రావును ఎంపిక చేయడం జరిగింది. ఈసందర్భంగా మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఏపి సిపిడిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పద్మ జనార్ధనరెడ్డి,డైరెక్టర్ సంతోష్‌రావు నుంచి అద్దంకి విద్యుత్ శాఖ డివిజన్ ఇఇ నల్లూరి మస్తాన్‌రావు ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు.ఈసందర్భముగా అద్దంకి డివిజన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మస్తాన్‌రావుని అద్దంకి,మార్టూరు సబ్ డివిజన్ డిఈఈలు,ఏఈలు అభినందనలు తెలిపారు.

బాత్రూం సింక్‌లో మృత శిశువు

విశాలాంధ్ర - బాపట్ల : బాత్రూంలో జన్మనిచ్చి అదే బాత్రూం సింక్‌లో పడేసిన ఘటన బాపట్ల పట్టణంలోని ప్రీతినర్సింగ్ ప్రవేటు ఆసుపత్రిలో మంగళవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు ఓ గుర్తుతెలియని నిండు గర్భిణీ ఒంటరిగా వచ్చి వైద్యుని వద్దకు వెళ్ళి ఆపరేషన్ చేయాలని అడిగినట్లు తెలిసింది. దీంతో ఆసుపత్రి వైద్యుడు నీతో మీ కుటుంబ సభ్యులను తీసుకొస్తే ఆపరేషన్ చేస్తానని తెలిపటంతో అదే ఆసుపత్రిలోని బాత్రూం సింక్‌లోకి వెళ్లి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం అదే బాత్రూంలో శిశువును నెట్టి అక్కడ నుండి వెళ్లిపోయినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది బాత్రూం కడిగేందుకు వెళ్లి చూసి విషయాన్ని వైద్యులకు చెప్పగా వెంటనే పోలీసులకు సమాచారం అందించటంతో పట్టణ ఎస్సై రఫీ సంఘటన స్థలానికి చేరుకున్నారు. డ్రిల్లింగ్ మిషన్‌తో శిశువును బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఏరియావైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రఫీ తెలిపారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర-పర్చూరు: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ మంగళవారం పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వినతిపత్రంను అందించారు. కార్యక్రమంలో బండి శంకరయ్య, పులిపాటి రవి, నరిసెట్టి ఆచార్యులు, మత్తే దేవిడ్, ప్రభుదాసు, రామారావు, పోతురాజు, చింతగుంట శ్రీనివాసరావు, లావు నాగేశ్వరరావు ఉన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న పోలీసు అధికారులు

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ శాఖలో చేసిన సేవలను గుర్తించి రాష్ట్రప్రభుత్వం 12 మంది జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందికి వివిధ పతకాలను ప్రకటించింది. అడిషనల్ ఎస్పీ మహేష్, జిల్లా స్పెషల్‌బ్రాంచ్ సీఐ ఏ.శ్రీనివాస్ మహోన్నత సేవా పతకం, ఎస్సై ఎమ్. వెంకటేశ్వర్లుకు పోలీస్ యాంత్రిక్ సేవ పతకాలను ప్రకటించారు. వీరితో పాటు 7 గురు పోలీస్ సిబ్బంది సేవా పతకాలు, ముగ్గురికి డీజీపీ కమెండేషన్‌లు అందుకున్నారు.

అడిషనల్ ఎస్పీ మహేష్

స్పెషల్‌బ్రాంచ్ సీఐ ఏ.శ్రీనివాస్

ఎమ్. వెంకటేశ్వర్లు, ఎస్సై వీఆర్

ఐటి కోర్ అర్ఎస్సై సిజే భరత్

ఎల్. వీరా నాయక్, సీసీఎస్ ఎస్సై

మురళీకృష్ణ ఇన్స్పెక్టర్ డి.సి.ఆర్.బి

వెంకటేశ్వర్లు సీఐ వేమూరు

ఏ.మల్లికార్జున, సీఐ చీరాల రూరల్

ప్రసాద్,ఎస్సై పర్చూరు

కమలాకర్, ఎస్సై మార్టూరు

వేణుగోపాల్ రెడ్డి,బాపట్ల రూరల్ సీఐ

కృష్ణయ్య,బాపట్ల పట్టణ సీఐ

శారదమణి పీపీ